

## కందుకూరి వెంకట మహాలక్ష్మి







గతవారమే చెల్లెలికీ, తమ్ముడికి పెళ్ళిళ్ళు చేసి తల్లితండ్రులు తన కప్పగించిన బాధ్యత సక్రమంగా నిర్వర్తించుకున్నాడు.

తల్లిబ్రతికున్నన్నాళ్ళు పెళ్లి చేసుకోమని పోరేది. అదిగో, ఇదిగో అంటూ తప్పించుకుంటూ వచ్చాడు. విసిగి విసిగి వేసారి పోయిన తల్లితండ్రులు తన చెల్లెళ్ళిద్దరి పెళ్ళిళ్ళు చేసారు. మిగతా చెల్లెలి, తమ్ముడి బాధ్యత తనమీద పెట్టి కన్నుమూసారు.

తల్లి తరువాత తమ్ముడూ, చెల్లెలూ కూడా పెళ్ళి చేసుకోమని బోధించేవారు. " నా కెందుకన్నా నలభైయ్యేళ్ళు వచ్చేసాయి!" అని వాళ్ళ దగ్గిర తప్పించుకునేవాడు.

వాళ్ళిద్దరు వున్నన్నాళ్ళూ టైముకి యింటికెళ్ళేవాడు. ఇప్పుడు యింటికెళ్ళాలంటే భయం. ముఖ్యంగా భయంకరమైన వంటరితనం. అందుకేవీలయినంతకాలం లాబ్‌లోనేగ డిపేస్తాడు. తన స్టూడెంట్లకి ,చెయ్యగలిగినంత సహాయం చేస్తూ వారి మధ్య జీవితాన్నిలాగేకొనసాగిరంచుకోవాలని నిశ్చయించుకున్నాడు.

ఆలోచిస్తూ లాబ్ బైటకొస్తున్న హరీష్‌కు బూట్ల చప్పుడు వినవడటంతో అక్కడే ఓ క్షణం ఆగి "ఎవరీ రాత్రివేళ వచ్చేది?" అనుకున్నాడు తనలోతనే.

"సార్! సార్! రూపని కారు గుద్దేసిందండీ! చాలా సీరియస్‌గా వుంది. డాక్టర్లు లాభం లేదని చెప్పేసారు సార్!" అంటూ ఆయాస పడుతూ చెప్తున్న తన స్టూడెంట్ గౌతమ్ మాటలు విని శిలలా నిలబడి పోయాడు హరీష్.

రూప హరీష్ దగ్గర రిసెర్చి స్కాలర్‌గా చేరి రెండు నెలలే అయింది. మంచి చురుకైన పిల్ల, తెలివైన పిల్ల అని వచ్చిన కొద్ది రోజుల్లోనే తెల్సుకున్నాడు. అలాంటి రూపకి ఏక్సిడెంటయిందంటే చాలా బాధపడుతున్నాడు.

హరీష్ గౌతమ్‌తో కలిసి ఆసుపత్రికి వెళ్ళి రూప శవాన్ని మాత్రమే చూడగలిగాడు.

రూప పుట్టిన ఏడాదిలోగా తండ్రిపోయాడని దిక్కులేని తల్లి ఈ బిడ్డని కళ్ళల్లో పెట్టుకుని పెంచి, చదువుచెప్పించి ఆమెమీదే పుట్టెడాశలు పెట్టుకుని బ్రతుకుతుందని తెలియగానే హరీష్ మనసు మరీ బాధతో గిలగిల్లాడింది.

అంత్యక్రియలయ్యాక స్మశానం నుంచి రూప తల్లి దగ్గరికి వెళ్ళాడు హరీష్. గదిలో గోల పెడుతోంది రూప తల్లి. బైట వరండాలోనే అలా కూర్చుండిపోయాడు హరీష్. ఇంతవరకూ ఎన్నడూ రూప తల్లిని చూడలేదు. ఈ విధంగా రావలసి వస్తుందని ఎన్నడూ అనుకోలేదు డాక్టర్ హరీష్. ఆమెనెలా పలకరించాలో, ఏమని పరిచయం చేసుకోవాలో తెలిటంలేదు. వచ్చిన వాళ్ళొక్కళొక్కళ్ళే వెళ్ళి పోతున్నారు.

నెమ్మదిగాలేచి గదిలో కెళ్ళాడు హరీష్. గోడకి తల కొట్టుకొని ఏడుస్తోందామె. "రూపా! తల్లీ!! నన్నెలా వదిలేసి వెళ్ళిపోయావు తల్లీ! నీ దిక్కుమాలిన తల్లి నీమీదేన్నాశలు పెట్టుకుందో మర్చిపోయావా తల్లీ! నేనెలా బ్రతుకుతాను తల్లీ! ఎవరికోసం యింక బ్రతకాలమ్మా! దేముడా! నన్నైనా తీసుకెళ్ళిపోలేకపోయావా? నన్నునాధని చేసి నాబిడ్డని తీసుకెళ్ళిపోయావా?" అంటూ పిచ్చిదానిలా రోదిస్తున్న ఆ మాతృమూర్తిని చూసి హరీష్ హృదయం ద్రవించి పోయింది.

"మీ ఇల్లు అచ్చం జూలా ఉందోయ్" అన్నాడు రామం ఇంటికొచ్చిన సుందరం.
"అవునవును... అప్పుడప్పుడు క్రొత్త జంతువులు కూడా వచ్చిపోతుంటాయ్".

"మరుపు"
"ఏమయ్యా నా బాకీ సంగతి మరచిపోయావా"
"ఇంకా లేదండి"
–కె.వి.మధుసూదనరావు.



వయసు ముప్పైఅయిదు దాటి వుంటాయి. "చిన్న వయసులోనే కష్టాల మూటని మోస్తున్నట్లుంది పాపం" అనుకున్నాడు మనసులో.

"చూడండి! అలా ఎంతసేపు బాధపడతారు చెప్పండి ! ఇది ఒకరు తీర్చలేని లోటు. మీకు మీరే ధైర్యం తెచ్చుకోవాలి!" అన్న హరీష్ మాటలకి ఆయన వైపుకి తిరిగింది రూప తల్లి. గది గుమ్మం వద్ద నిలబడ్డ హరీష్, అంత దుంఖంలో వున్న రూప తల్లి ఒకరి నొకరు చూసుకుని "మీరా!" అంటే "నువ్వా?" అనుకున్నారు ఆశ్చర్యంతో.

అవును నేనే హరిని, నీ స్కూల్‌మేట్‌ని, రూప గైడ్‌ని అన్నాడు తమాయించుకుంటూ

***

రూపపోయి అప్పుడే నెల దాటింది. ఏదో పోగొట్టుకున్నవాడిలా హరీష్ బాధపడసాగాడు. రోజూ లాబ్‌నుంచి రూప తల్లిదగ్గరకెళ్ళి చూసి వచ్చేవాడు. ఆమె దుఃఖాన్ని చూడలేని హరీష్ "ఎప్పటికైనా ఈమె తేరుకుంటుందా?" అనుకునేవాడు. ఏదో వేదన అతన్నికూడా దహించి వేసేది. ఆఖరికోనిశ్చయానికొచ్చిన వాడిలా బయలు దేర్గాడు రూపతల్లి దగ్గరికి.

"అనూ నన్ను క్షమించమని అడగటానికి యిది సమయం కాదు. అయినా అడుగుతున్నాను. క్షమించవూ?" అంటూ అనూరాధ చేతుల్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు హరీష్.

ఇద్దరి ఆలోచలనూ కొన్నేళ్ళ వెనక్కి ఒక్కసారిగా పరిగెత్తాయి.

అది పట్నం కాదు, పల్లెకాదు. చిన్న టౌను. హరి ఏడవ తరగతి చదువుతున్నాడు. అనూరాధ ఆరవతరగతి చదువుతోంది. పదేళ్ళు నిండని అనూరాధ చందనపు బొమ్మలాగుండేది. స్కూల్లో హరి, అనూరాధలు ఎంతో స్నేహంగా కలిసి, మెలిసి తిరిగి కబుర్లు చెప్పుకునేవారు. హరి, అనూరాధలు చదువులో చాలా చురుకైన వాళ్ళు. హరి తరువాత ముగ్గురు ఆడపిల్లలే కావడంతో హరిని తల్లితండ్రులు ఎంతో అపురూపంగా చూసుకునేవారు. ఆ ముద్దుతో ఇంట్లో అతను ఆడింది ఆట పాడింది పాట అయ్యేది. హరి స్నేహితులీ విషయం కనిపెట్టి, అతని చేత ఆ ఇంటి నుంచి తమకి కావలసిన డబ్బు, సామాన్లు తెప్పించుకునేవారు. ఆడబ్బుతో సినిమాలకీ, హొటళ్ళకీ తిరగడం ప్రారంభించారు. అలా ఆ స్నేహితుల సహవాసంలో పడి చదువులో వెనక పడసాగాడు. రానురాను వచ్చిన ప్రతీసినిమా చూసి అందులోలా తనూ పెద్ద హీరో అయి పోవాలని అనుకునేవాడు. చవకబారు సినిమాల మహాత్యం అతని మీద బాగా పని చేయసాగింది. క్లాసులు ఎగ్గొట్టి స్నేహితుల్ని చుట్టూ చేర్చుకుని సినిమాలో హీరోని అనుకరించి వాళ్లు తనని మెచ్చుకుంటూంటే తనో పెద్ద హీరో అయిపోయినట్లు భావించేవాడు. స్నేహితులంతా తనని పొగుడుతుంటే గర్వపడిపోయేవాడు. అది అంతటితో ఆగక ఒకరోజు 'హీరోకి పక్క హీరోయిన్ లేకపోతే ఎలా?' అనుకున్నాడు. వెంటనే అందాల భరిణ అనూరాధ గుర్తొచ్చింది. పన్నెండేళ్ళ హరికి ఆలోచన తక్కువ. మంచి, చెడూ తెలియని వయసు. సినిమాలో హీరో పక్కన హీరోయిన్ ఎలా ఎగిరింది. ఎలా పాట పాడింది మాత్రం గుర్తుంది. తల్లి తండ్రుల ప్రేమ తప్ప ఎరగని పసివయసు. హీరో పక్కన హీరోయిన్ లేకపోతే బాగుండదన్న ఆలోచన రాగానే తను హీరో, అనూరాధ హీరోయిన్ అని తనే నిశ్చయించేసుకున్నాడు. ఆ మర్నాటి నుంచీ స్కూల్లో అందరికీ ఆ విషయం చెప్పేడు. పైగా 'నిన్న నాకో కల వచ్చింది రామూర్తీ! అనూరాధని నేను లవ్ చేస్తున్నట్లుకాలవ గట్టుని కూర్చుని తన వడిలో నాతల పెట్టుకుని పాటపాడుతున్నట్లు అని గర్వంగా చెప్పేవాడు. ఆ మర్నాడు మరో స్నేహితుడి దగ్గరకెళ్ళి 'ఫలానా సినిమాలోలాగ నేనూ నా హీరోయిన్ అనూని పెళ్ళి చేసుకున్నానురోయ్! కస్కీ!" అని

చెప్పేవాడు. ఆ మర్నాడు మరొకడితో అనూరాధ నాన్న నాకు అనూనిచ్చి పెళ్ళి చెయ్యనన్నాడని నేనూ అనూ ఆత్మహత్య చేసుకున్నట్లు కలొచ్చిందోయ్!" అనేవాడు. ఇలా రోజుకో కలనల్లి స్నేహితులందరితో చెప్పి హీరో పోజు పెట్టేవాడు.

ఈ విషయం తెలిసిన కొందరు పిల్లలు హరిని చూడగానే "అనూరాధ! నీ మొగుడొస్తున్నాడె! నీ హీరోగారే!" అని ఏడిపించేవారు. అతను చెప్పే కలల్ని ఆమెకి చెప్పి ఉడికించేవారు. అంతవరకూ హరితో చనువుగా తిరిగి కబుర్లు చెప్పే అనూరాధ పిల్లల వేళాకోళాలతో అతనితో మాట్లాడటం మానేసింది.

ఈ విషయం అలా వెళ్ళి, వెళ్ళి క్లాసు మేష్టార్ల దగ్గరికి, ఆ తరువాత హెడ్ మేష్టారికి కూడా తెలిసి పోయింది. వెంటనే తనరూంకి రమ్మని హరికి కబురంపారు హెడ్ మాష్టారు.


అమాయకంగా హెడ్ మాష్టారి గదిలోకొచ్చిన హరిని చింత బరికల్లాంటి బెత్తాలతో స్వాగతం పలికారు హెడ్‌మాష్టారు.

"వేలెడంత లేవు వెధవ! వెలగ బెడుతున్నది ఏడోక్లాసు! నీ బతుక్కి ప్రేమ, పెళ్ళి, లొవ్వూ, గివ్వూట్రా రాస్కెల్!" అంటూ చితక బాది, "ఇంకెప్పుడూ ఇలాంటి వెర్రి వేషాలె య్యొద్దని" చెప్పి ఇంటికి పంపారు.


ఆ దెబ్బలకి భయపడిపోయిన హరి వారం పదిరోజులు జ్వరంతో బాధపడి మళ్ళి స్కూలుకొచ్చారు. కాని అనూరాధ కనపడలేదు. ఎవరినడగాలన్నా భయం. మేష్టారికి తెలిస్తే మళ్ళి కొడతారన్న భీతి. కొన్నాళ్ళకి తెలిసిందేమంటే తోటి విద్యార్థినుల వేళాకోళాలని భరించలేని ఆ పసి హృదయం చదువు మానేసి, ఇంట్లో కూర్చుందని. ఇంట్లో వాళ్ళు ఎంత బ్రతిమాలినా స్కూలుకెళ్ళనంటోందని తెలిసిన హరి మనసు ఆవేదనకి లోనయింది. హరి స్కూల్లో ఎవ్వరితో కలవలేకపోయేవాడు. ఇదివరకటి చురుకుతనం లేదు. ఆసంఘటన తరువాత అతనిలో ఒకరకమైన స్తబ్దత ఆవరించింది. ఓ మూల బెంచీ మీద కూర్చుని పాఠాలు విని ఇంటికొచ్చేవాడు.

విషయమంతా తెలుకున్న హరి తల్లి తండ్రులు అతన్ని తీసుకెళ్ళి వేరేవూళ్ళో చేర్పించి హాస్టల్‌లో పెట్టి వచ్చారు.

వయసు పెరుగుతోంది. పైక్లాసులకి వెళ్తున్న హరికి మాత్రం ఆనాటి సంఘటన మరుగున పడటంలేదు. హరి మనసు నిత్యం బాధపడేది ఒక్క విషయానికే – చదువులో ఎంతో చురుకైన అనూరాధ తనవంచి చదువు మానేసి వెళ్ళిపోయిందన్నది. ఆ నాడు తనకి ప్రేమంటే ఏమిటో తెలీదు. కాని చవకబారు సినీమాల ప్రభావం ఎంత దారుణమైన పనికి దారితీసింది!! నిజానికి తను






అనూరాధని ప్రేమించాడా! ప్రేమంటే ఏమిటో తెల్సా? అవన్నీ యిప్పుడు ప్రశ్నించుకుంటే ఎంత తెలివి తక్కువ వాగుడు వాగాడో తెలుస్తోంది. ఎంత అనాలోచితంగా, పిచ్చివాడిలా మాట్లాడాడో యిప్పుడు అర్థమవుతోంది. సినిమాల్లో చూసొచ్చినట్లు చెయ్యాలనుకునేవాడు. అందరూ మెచ్చుకుంటోంటే అందులో డైలాగులు వల్లించేవాడంతే!! కానీ దాని పర్యవసానం ఓ పసి హృదయంమీద దెబ్బతీసి, ఆమె భవిష్యత్ నాశనం చేస్తుందని ఊహించలేదు. ఇప్పుడది ప్రతీక్షణం తన్ని దహించివేస్తోంది. అనూరాధ ఒక్కసారి కనిపిస్తే బాగుండును. ఆనాటి కుర్రచేష్టలకి క్షమార్పణ అడగాలని వుంది" అనుకునేవాడు. కానీ ఎక్కడుందో?

తను శలవలకి వెళ్ళినపుడు తెలిసిందేమిటంటే ఆ వూరి నుంచే వాళ్ళ కుటుంబం వెళ్ళిపోయిందని .

అనూరాధ తన్నెంత అసహ్యించుకుంటోందో! నావంచి చదువు మానేసింది. ఆ పాపం ఎవరికి? నాకే! నాకే!!

ఆ సంఘటనతోటే హరిలో ఎంతో మార్పు వచ్చేసింది. ఆనాటిలగాయితూ ఏ స్త్రీవైపూ తలెత్తి చూసేవాడు కాదు. ఆడవాళ్ళంటే ఒకరకమైన భీతి. తల్లి, చెల్లెళ్ళతో తప్ప పరాయి స్త్రీలతో మాట్లాడేవాడుకాదు. అనూకి చేసిన అన్యాయానికి అనుభవించవలసిన శిక్షగా తనూ బ్రహ్మచారిగా వుండిపోయాడు. ఒకరకమైన వైరాగ్యం, తనమీద తనకే అసహ్యంతో యిలా శిక్షించుకోసాగాడు. పెళ్ళి చేసుకోమని ఎందరు చెప్పినా తనలో పెళ్ళి చేసుకోవాలన్న కోరిక కలిగేదికాదు. అనూరాధ గుర్తొచ్చి మనసు వికలమై పోయేది. పెళ్ళి చేసుకోకపోవడానికి కారణం ఎవ్వరడిగినా చెప్పలేదింతవరకు, కడుపులో వున్న అగ్ని గుండాన్ని చల్లార్చుకునే మార్గంలేక తనలో తనే కుమిలిపోసాగాడు.

డాక్టరేట్ వచ్చింది. మంచి పదవినలంకరించాడు. ఏలోటూలేదు. అయినా జీవిత మంతా తీరని లోటే-!!

మళ్లీ కొన్నాళ్ళకి ఈ విధంగా విధవగా, ఉన్న ఒక్క కూతుర్ని పోగొట్టుకున్న కడుపుకోతతో రోదిస్తున్న తరుణంలో అనూరాధని కలిసాడు.

జీవితం చాలా చిత్రమైనది. పదకొండేళ్ళ వయసప్పుడు విడిపోయిన స్నేహితులు యిన్నేళ్ళకి, ఈ విధంగా కలియడం విచిత్రమే!

అనూకి జరిగిందంతా చెప్పాడు. రెండు చేతులూ పట్టుకుని క్షమించమని బ్రతిమిలాడాడు. జవాబుగా అనూరాధ తలదించుకుంది.

ఆనాడు స్నేహితులంతా ఏడిపించి వుండకపోయివుంటే రాను, రాను హరియందు తనకీ ఆకర్షణ పెరిగి వుండేదేమో! అప్పుడు ఆ స్నేహం

ఎలాగుండేదో!!" అనిపించిందామెకి. "కానీ పైకి అనే ధైర్యం యిప్పుడు లేదు. ఆనాడు స్నేహితులకి భయపడింది. ఈనాడు సమాజానికి భయపడ్డాలి" అనుకుంది.

'అనూ నేను ఏకాకిని, నువ్వూ ఏకాకివి మనిద్దరం ఒకరికొకరున్నాము. ఇప్పుడు ఏ ఒక్కరికీ భయపడను. నా అండ నీకెప్పుడూ వుంటుంది. ఇది సినిమాల్లోలాంటి ప్రేమ, డైలాగులూ కావు. జీవితం విలువ తెలిసి అడుగుతున్న మాటలు. నీ రూపని నీకు తెచ్చివ్వలేను కానీ నీకు తోడుగా వుండి, నీ బాధ్యతని వహిస్తాను. నీకు నేనున్నాను కాదనకు అనూ! కాదనకు!! ఆ రోజులు మర్చిపో – ఆనాడు చేసిన తప్పుకు జీవితాంతం నాకు శిక్ష విధించకు. నా పశ్చాత్తాపానికి విముక్తి కలిగించు అనూ!" అంటు ఆమె చేతుల్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు డాక్టర్ హరీష్

* * *


విశాఖ సాహితి విజ్ఞప్తి

సుప్రసిద్ధ కథారచయిత శ్రీ భమిడిపాటి రామగోపాలం (భరాగో) సమగ్ర కథా సంకలనం 28.2.90 లోగా వెలువరిస్తున్నాము. నూరు రూపాయల వెలగల ఈ కథా సంకలనం 15.2.90 లోగా రు. 65-00 లు 'బ్యాంక్ డ్రాఫ్టు' గా గాని, మని యార్డరు ద్వారా గాని పంపేవారికి మార్చి మొదటి వారంలో రిజిష్టర్డు పోస్టులో పంపగలం. భరాగో అభిమానులు, పాఠకులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోగలరని విజ్ఞప్తి.

ఎ. యస్వీ. రమణారావు,
కార్యదర్శి, విశాఖ సాహితి,
26-14-388 వుడ్ యార్డ్ స్ట్రీట్,
విశాఖపట్టణం - 530 001




# సింహానికి కోపం వచ్చింది



సింహాన్ని జైల్లో పెట్టారు.

ఈ వార్త నన్ను ఆందోళనకు గురి చేసింది.

సింహం అంటే అడవిలో తిరిగేది కాదు. నరసింహాన్ని మేమంతా సింహం అని పిలుస్తాం. ఆ పోలిక అంతవరకే. అంతకుమించి 'సింహం'లో సింహం లక్షణాలు లేవు. అతన్తో నా పరిచయం ఈ నడుమే అయినా మేం మంచి స్నేహితులం అయ్యాం.

ముఖ్యంగా సింహం నా భవిష్యత్ పట్ల ఎంతో ఆశాభావం ప్రకటిస్తాడు. నేను కథలూ, కవిత్వం రాస్తుంటాను. ఇప్పుడిప్పుడే పత్రికల్లో వస్తున్నాయి. మా పరిచయం కూడా వాటి ద్వారానే